నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 9, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు : 8
PAGES




కొడకండ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- గెలిచినా, ఓడినా ప్రజల కోసం పనిచేస్తా
- 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో అవినీతికి తావులేదు.. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8

# .. అనే నేను

## అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యేలు

- 14న ప్రమాణస్వీకారం చేయనున్న పల్లా, కడియం, కౌశిక్
- ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు మంత్రులకు శాఖల కేటాయింపు
- సీతక్కకు పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమం
- కొండా సురేఖకు దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖలు
- ఐటీ, ఐ అండ్ పీఆర్, శాసనసభ వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు
- పొన్నంకు రవాణా, బీసీ సంక్షేమం

మధ్య పేజీలో


ధనసరి అనసూయ (సీతక్క)


కొండా సురేఖ


దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


పొన్నం ప్రభాకర్

ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు ఆడబిడ్డలకు మంత్రులుగా అవకాశం దక్కగా వారికి శనివారం శాఖలను కేటాయించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనల మేరకు ములుగు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్కకు కీలకమైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖలు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా గెలిచిన కొండా సురేఖకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖలను కేటాయిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఉమ్మడి జిల్లా నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో శనివారం అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, హుజూరాబాద్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి ఈనెల 14న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

*- వరంగల్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## ముగ్గురు ఎమ్మెల్సీల రాజీనామా

- ఇటీవల ఎమ్మెల్యేలుగా గెలిచిన నేపథ్యంలో నిర్ణయం
- మండలి చైర్మన్‌కు రిజైన్ లెటర్లు అందజేసిన కడియం, పల్లా, కౌశిక్.. ఆమోదించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

8

# హ్యాపీ ఫ్రీ జర్నీ

## ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

- పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో వారికి జీరో టికెట్
- అమలులోకి వచ్చిన మహాలక్ష్మి పథకం
- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్లు, ఆర్టీసీ అధికారులు
- తొలిరోజు ఆడబిడ్డలతో కిక్కిరిసిన బస్‌స్టేషన్లు

- మధ్య పేజీలో

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రారంభించగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ప్రభుత్వం, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు అన్ని డిపోల్లో ఇందుకోసం ఏర్పాట్లు చేయగా రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో టికెట్ లేకుండా ప్రయాణించే వెసులుబాటు కల్పించింది. ఈమేరకు ఎక్కడికక్కడ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, భవేశ్‌మిశ్రా, ఇలా త్రిపాఠి, శివలింగయ్య, శశాంక, హనుమకొండ బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీలత, డిపో మేనేజర్లతో కలిసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించగా మహిళలు, విద్యార్థులు జీరో టికెట్‌పై ప్రయాణించి సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తొలిరోజు ఆడబిడ్డలతో ఆర్టీసీ బస్‌స్టేషన్లన్నీ కిటకిటలాడాయి. పథకాన్ని పక్కాగా అమలుచేసేందుకు గాను ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేసింది.

*- హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9*


మహాలక్ష్మి పథకంలో భాగంగా భూపాలపల్లిలో ఉచిత బస్సు ప్రయాణంలో జీరో టికెట్ చూపిస్తున్న మహిళలు

## వైభవం.. పంబారట్టు ఉత్సవం

*అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన నర్సంపేట*

- మాలధారులతో కిటకిటలాడిన మాదన్నపేట పెద్ద చెరువు
- కన్నుల పండువగా హరిహరసుతుని ఊరేగింపు, జలక్రీడలు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

8


నర్సంపేట రూరల్ : పంబారట్టులో అయ్యప్ప స్వామి విగ్రహానికి తేనెతో అభిషేకం చేస్తున్న గురుస్వాములు